'పది'లో ఉత్తమ ఫలితాలు సాధించాలి: డిఇఒ

విద్యార్థులతో మాట్లాడుతున్న డిఇఒ షేక్ సలీంబాషా

ప్రజాశక్తి - ముమ్మిడివరం

వచ్చే టెన్త్ పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి, జిల్లాను ప్రతమ స్థానంలో నిలిపేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని డిఇఒ షేక్ సలీం బాషా సూచించారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక జెడ్పి బాలుర ఉన్నత పాఠశాలను ఆయన గురువారం అకస్మికంగా సందర్శించారు. దీనిలో భాగంగా పాఠశాల పరిసరాలను పరిశీలించారు .అనంతరం టెన్త్ విద్యార్థులను పూరైన సిలబస్ నుంచి ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు..ఆయన వెంట బివివి.సుబ్రహ్మణ్యం, పాఠశాల హెచ్ఎం బీర హనుమంతరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రంథాలయాల్లో సమస్యల తిష్ట

- గ్రంథాలయాల అభివృద్ధిని విస్మరించిన ప్రభుత్వాలు
- ఇరుకుగదులతో అసంపూర్తి భవనాలు
- పలు చోట్ల ఇన్‌ఛార్జులుగా అదనపు బాధ్యతలు


విశాలమైన రాక్స్ లేక కిక్కిరిసిన పుస్తకాలు

శ్లాబ్ వేసి అసంపూర్తిగా వదిలేసిన ఆలమూరు గ్రంథాలయం (ఇన్‌సెట్)లో ఇరుకు గదిలో రీడింగ్ హాలు

ప్రజాశక్తి - ఆలమూరు

జిల్లాలో గ్రంథాలయాలు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి. విద్య మనిషి మనుగడలో అతి ముఖ్యమైనది. ప్రాథమిక విద్య నుంచి పిహెచ్‌డి వరకు ఏ విద్య కైనా గ్రంథాలయ అవసరం ఉంటుంది. అలాంటి విద్యకు సంబంధించిన గ్రంథాలను ఉంచేందుకు ప్రభుత్వాలు గ్రంథాలయాలను విద్యలో ఒక భాగంగా ఏర్పాటు చేశారు. అలాంటి గ్రంథాలయాలను ఇటీవల కాలంలో అభివృద్ధి చేయక పారదర్శకతను కోల్పోతూ సరైన సేవలు అందించలేక పోతున్నాయి. జిల్లాలో సుమారు 100 వరకు గ్రంథాలయాలు ఉన్నాయి. వీటిలో సుమారు 20 వరకు అదనపు బాధ్యతలతో ఇన్చార్జిల పాలన విధులతో ఎటు చూసినా సమస్యలతో కొట్టుమిట్టాడుతూ ఉన్నాయి. ఇరుకు గదులతో అసంపూర్తి భవనాలతో పాఠకులకు ప్రశాంత వాతావరణం కల్పించలేని స్థితిలో గ్రంథాలయాలు ఉన్నాయి. ఈ కోవలోనే సుమారు దశాబ్ద కాలంగా మండల కేంద్రంలోని ఆలమూరు ప్రభుత్వ గ్రంథాలయం అభివృద్ధికి నోచుకోక సిబ్బంది లేక ఇన్చార్జుల విధులతో అసంపూర్తి భవనాలతో వెలవెలబోతోంది. ఈ గ్రంథాలయంలో పర్మనెంట్‌గా గ్రంథాలయ అధికారి, అటెండర్, స్వీపర్ పోస్టులు ఉండగా ప్రస్తుతం స్వీపర్ కాంట్రాక్ట్ పద్ధతిలో రెగ్యులర్ గా కొనసాగుతున్నారు. పదేళ్ల క్రితం ఇక్కడ గ్రంథాలయ అధికారి ఉద్యోగ విరమణ చేయగా ఆ స్థానంలో కొంతకాలం అంగర గ్రంథాలయ అధికారిని, తర్వాత ఆత్రేయపురం గ్రంథాలయ అధికారిని ఇన్చార్జిగా అదనపు బాధ్యతలు అప్పగించి కొనసాగిస్తున్నారు. దీంతో ఈ రెండు మండల కేంద్రాల్లోని గ్రంథాలయాల్లో గ్రంథాలయాధికారి వారంలో మూడు రోజులు ఆత్రేయపురంలోనూ, మూడు రోజులు ఆలమూరులోనూ విధులు నిర్వహిస్తు సరైన న్యాయం చేయలేక పోతున్నారు. ఈ రెండు చోట్ల వారంలో మిగిలి ఉన్న మూడు రోజులు స్వీపర్ల పర్యవేక్షణలో కాలం వెళ్లడం ఆశ్చర్యం కలిగిస్తుంది. ఇదిలా ఉండగా ఆలమూరు గ్రంథాలయం పై భాగంలో రీడింగ్ రూమ్ కోసం దశాబ్ద కాలం క్రితం శ్లాబ్ పనులు చేసి అసంపూర్తిగా వదిలేశారు. దీంతో పుస్తకాలను భద్రపరచడానికి గ్రంథాలయ అధికారి, రీడింగ్ హాలు లేక పాఠకులు అవస్థలు పడుతున్నారు. ఆలమూరు గ్రంథాలయం పై భాగాన్ని నిర్మాణ పనులు పూర్తి చేసి, క్రింది భాగాన్ని పుస్తకాలు భద్రపరచుకోవడానికి అనువుగాను, పై భాగాన్ని రీడింగ్ హాలుగా పాఠకులకు అందజేస్తే బాగుంటుందని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఈ గ్రంథాలయం గ్రేడ్-2 గా ఉన్నతి చెందిందని, ఇక్కడ శాశ్వత గ్రంథాలయ అధికారితో పాటుగా అటెండర్ ను నియమించాలని పాఠకులు కోరుతున్నారు.

గ్రంథాలయం విద్యార్థుల పాలిట కల్పవృక్షం

గ్రంథాలయం విద్యార్థుల పాలిట కల్ప వృక్షం విద్యాసముపార్జనకు అనువుగా చేయాల్సిన గత ప్రభుత్వం దానిని విస్మరించడం పద్ధతి కాదు. ఆలమూరు గ్రంథాలయాన్ని భవన పైభా గం త్వరితగతిన అభివృద్ధి చేస్తే పాఠకులకు మరి ంత అణువుగా ఉం టుంది. ఈ విషయాన్ని స్థానిక ఎంఎల్ఎ బం డారు సత్యానందరావు దృష్టికి తీసుకెళ్లాం. దీనిపై ఎంఎల్ఎ సానుకూలంగా స్పందించారు.

-వంటిపల్లి సతీష్ కుమార్, మాజీ సొసైటీ చైర్మన్, ఆలమూరు

రూ.6 లక్షల నిధులు మంజూరు చేయాలి

స్థానిక గ్రంథాలయం పై భాగంలో శ్లాబ్ వేసి వదిలేశారు. దీన్ని అభివృద్ధి చేయడానికి రూ.6 లక్షలు మంజూరు చేస్తే రీడింగ్ హాల్ అందుబాటులోకి వస్తుంది. దీంతో గ్రంథాలయం కింది భాగాన్ని పుస్తకాల ర్యాగ్స్ ఏర్పాటు చేసి భద్రపరచుకోవడానికి అనువుగా మారుతుంది. ఈ నిధులను మండల పరిషత్ నుంచి మంజూరు చేయాలని కోరాం.

-ఈదల నల్లబాబు, ఎంపిసి మాజీ చైర్మన్, ఆలమూరు

పోటీ పరీక్షలకు అందుబాటులో పుస్తకాలు

స్థానిక గ్రంథాలయంలో అన్ని రకాల పుస్తకాలు అందుబాటులోకి వచ్చాయి. వివిధ పోటీ పరీక్షలకు వెళ్లే వారు ఈ పుస్తకాలను వినియోగించుకోవాలని కోరుతున్నాం. గతంలో లేని కాంపిటేటివ్ మెటీరియల్ బుక్స్ అందుబాటులో ఉన్నాయి. వీరికి అణువుగా పైభాగం రీడింగ్ హాలు త్వరితగతిన నిర్మాణం పూర్తి చేసి అందజేస్తే బాగుంటుంది.

-టి.నమశ్శివాయ, ఇన్‌ఛార్జ్ గ్రంథాలయ అధికారి, ఆలమూరు

లంక భూముల కోసం వివాదం

- శేరిలంకలో ఉద్రిక్తత
- ప్రత్యేక పోలీసులతో బందోబస్తు

మూడు లంకల గ్రామాల ప్రజలతో మాట్లాడుతున్న పోలీసులు

ప్రజాశ క్తి - రామచంద్రపురం

కె.గంగవరం మండలంలోని ఐలాండ్ గ్రామం శేరిలంకలో లంక భూముల వివాదంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. శేరిలంకలోని దళితులు గత 35 ఏళ్లుగా గోదావరి లంక భూములు సాగు చేసుకుని జీవనం సాగిస్తున్నారు అయితే గత వారం రోజులుగా పక్కనే గల లంక గ్రామాలు ఠానేలంక, గోపాలంక గ్రామస్తులు ఆ లంక భూములు తమకే చెందుతాయని గొడవకు దిగారు. దీంతో పెద్ద ఎత్తున లంక భూముల్లో మూడు గ్రామాల ప్రజలు చేరుకున్నారు. దీంతో ఉద్రిక్త పరిస్థితులు నెల కొన్నాయి. విషయం తెలుసుకున్న కె.గంగవరం పోలీసులు, ముమ్మిడివరం పోలీసులు ప్రత్యేక పోలీసు బలగాలతో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. లంక భూముల విభాగం కావడంతో తహశీల్దార్లతో మాట్లాడి సమస్య పరిష్కారం దించుకోవాలని సూచించారు. లంక భూములను రామచంద్రపురం ఆర్‌డిఒ, అమలాపురం ఆర్‌డిఒ పరిశీలించారని ప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉందని పోలీసులు తెలిపారు.

35 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న భూమి

శేరిలంకలోని దళితులు సుమారు 35 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న లంక భూముల్లో వేరే లంకల భూములు రైతులు వచ్చి అనవసర వివాదాలు సష్టిస్తున్న తరుణంలో వివాదాలు చోటు చేసుకుంటున్నాయని దీనిపై రెవెన్యూ అధికారులు తమకు న్యాయం చేయాలని గ్రామ సర్పంచ్ కొండే పూడి భద్రరావు ప్రజాశక్తికి తెలిపారు. వచ్చాక పోలీసు బలగాలు రావడంతో వివాదం సద్దుమణిగిందని ఈ సందర్భంగా ఆయన వివరించారు.

గల్ఫ్‌లో ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూలు

ఇంటర్వ్యూలకు హాజరైన నిరుద్యోగులు

ప్రజాశక్తి - రాజోలు

స్థానికఅంబేద్కర్ సామాజిక భవనంలో గురువారం ఉపాధి రీత్యా గల్ఫ్ దేశాలకు వెళ్లే కార్మికులకు నేషనల్ వర్కర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తెలంగాణ ఓవర్ సీస్ మేన్ పవర్ కంపెనీ(టామ్ కామ్) గురువారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈమేళాకు 300 మంది నిరుద్యోగులు హాజరు అయ్యారు. గ్రీసు, జర్మనీ, జపాన్, ఇజ్రాయిల్, దుబాయ్ దేశాల్లో హౌస్ కీపింగ్, వెయిటర్స్, ఎలక్ట్రీషియన్, ప్లంబింగ్, కార్పెంటర్ ఉద్యోగాలకు 20 నుంచి 45 సంవత్సరాల వయస్సు గల వారికి ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపికైన వారికి శిక్షణ ఇచ్చి ఉచితంగా వీసాలు ఇస్తామని టామ్ కోఆర్డినేటర్ లు పి.విశాల్, భార్గవ్ రామ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నేషనల్ వర్కర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ లీగల్ అడ్వజర్ నల్లి శంకర్, రుత్విక్, నరేష్, సిహెచ్.రవికుమార్, మోహన్, నోబెల్, మల్లిక, వెంకట లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు రగ్గుల పంపిణీ

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మండలంలోని ర్యాలి గ్రామంలోని అనూస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 50 మంది వృద్ధులకు రావులపాలెం విక్టరీ గ్రూప్స్ అధినేత విక్టరీ వెంకటరెడ్డి సమకూర్చిన రగ్గులను గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విక్టరీ బద్రి, ఫిజియోథెరపిస్ట్ మోహిత్ కృష్ణ, అనూస్ అధ్యక్షురాలు అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.


హార్వెస్టర్‌తో వరి చేలు కోత

వరి కోతలు ప్రారంభం

ప్రజాశక్తి - రామచంద్రపురం

తొలకరి వరి పంట పూర్తిగా పక్వానికి రావడంతో రైతులు వరి కోతలు ప్రారంభించారు. తొలకరి వరి చేలు లో ఎక్కువగా నీరు ఉండటంతో పాటు ఇటీవల భారీ వర్షాలకు, ఈదురుగాలులకు పలుచోట్ల వరిచేలు నేలకొరిగాయి. నేలకొరిగిన వరి చేలను రైతులు వ్యవసాయ కూలీలతో కోతలు ప్రారంభించారు. ఇదే సమయంలో ఆధునిక యంత్రాలైన హార్వెస్టర్లతో మిగిలిన రైతులు కోతలు ప్రారంభించారు. ఎప్పటికీ కేంద్ర ప్రభుత్వం ధాన్యం మద్దతు ధర ప్రకటించడంతో పాటు ప్రస్తుతం వాతావరణం కోతలకు అనుకూలంగా ఉండటంతో రైతులు తొలకరి వరి చేలు కోస్తున్నారు. హార్వెస్టర్లతో కోసిన వరి చేలకు నూర్పిడి పని లేనందున వెంటనే ధాన్యాన్ని ఆరబెట్టుకుని అమ్మకానికి సిద్ధం చేస్తున్నారు. ప్రస్తుతం పనులు ప్రారంభం కావడంతో కూలీలు రైతులు అందరూ పంట పొలాల్లోనే కనిపిస్తున్నారు. మరో వారం రోజుల్లో పనులు మరింత ముమ్మరంగా ప్రారంభమవుతాయని ఈ సందర్భంగా పలువురు వ్యవసాయ కూలీలు వ్యాఖ్యానిస్తున్నారు. అదేవిధంగా వరిచేలు పంట విరివిగా పండి దిగుబడులు అధికంగా వచ్చే అవకాశం ఉందని రైతన్నలు ఆశ భావం వ్యక్తం చేస్తున్నారు.

కార్టూ'నిజం'



11 నుంచి హైవే విస్తరణకు సర్వే

వివిధ శాఖల అధికారులతో జెసి నిషాంతి సమావేశం

సమావేశంలో పాల్గొన్న అధికారులు, (ఇన్‌సెట్)లో మాట్లాడుతున్న జెసి టి. నిషాంతి

ప్రజాశక్తి - అమలాపురం

రావులపాలెం నుంచి అమలాపురం వరకు జాతీయ రహదారి 216 ఇ విస్తరణ పనులకు ఈ నెల 11 వ తేదీ నుంచి సర్వేను రెవెన్యూ, సర్వే, ఆర్ అండ్ బి శాఖల సమన్వయంతో నిర్వహించాలని నిర్వహించాలని జెసి టి.నిషాంతి ఆదేశించారు. గురువా రం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో రెవెన్యూ సర్వే రహదారులు భవనాలు శాఖ ఆర్డబ్ల్యూఎస్, ట్రాన్స్‌కో, అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమలాపురం అంబాజీపేట, కొత్తపేట, అయినవిల్లి, రావులపాలెం మండలాల మీదుగా ఈ జాతీయ రహదారి 216 ఇ సుమారు 23 మీటర్ల వెడల్పుతో విస్తరించడానికి డి పి ఆర్ రూపొందించడానికి చర్యలు చేపట్టిన ట్లు తెలిపారు. తొలుతగా విస్తరణకు సంబంధించి భూసేకరణ ప్రక్రియ నిర్వ హణ కై ఈ నెల 11 నుంచి వారం రోజులపాటు పూర్తిగా సర్వే నిర్వ హించాలని ఆదేశించారు ఈ మార్గం వెంబడి ఉన్న పైపులైన్లు ట్రాన్స్‌కో, ట్రాన్స్‌ఫార్మర్లు, తదితర కట్టడాలను గుర్తించి వాటి మార్పుకు ఆయా శాఖల ద్వారా నివేదికలను ఆయా శాఖల హెచ్‌ఒడీలు తద్వారా జాతీయ రహదారుల శాఖకు సమర్పించాలన్నారు. జల వనరుల శాఖ అధికారులు పంట కాలువ వెంబడి ఉన్న భూముల సర్వే నెంబర్లను విస్తీర్ణం తాలూకా వివరాలు కూడా జాతీయ రహదారుల అధికారు లకు అందజేయాలన్నారు జియో కోఆర్డినేట్స్ తో సర్వేను నిర్వహించాలని సూచించారు. ఈ సర్వే ప్రక్రియలో రహదారి వెంబడి ప్రభుత్వ కట్టడాలు ఆస్తులు ఉన్న శాఖల అధికారులు సకాలంలో స్పందించి తమ శాఖల హెచ్వోడీ ల ద్వారా నివేదికలను జాతీయ రహదారుల విభాగానికి సమర్పించాలని సూచించారు. జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాల కులు ఐదు మండలాల నుండి సర్వేయర్లను నియమించాలని జాతీ య రహదారుల అధి కారులు తమ సాంకేతిక సిబ్బందిని ఈ సర్వే ప్రక్రియకు నియమించాల ని ఆమె ఆదేశించారు. ఈ హైవే వెంబడి 58 కి.మీ మేర గ్రీన్‌ఫీల్డ్ ఏర్పాటు చేయా ల్సి ఉంటుం దని, విస్తరణలో ఆక్రమణలు ఉంటే తొలగించాలన్నారు. సమావేశంలో జాతీయ రహదారులు విభాగం కార్యనిర్వాహక ఇంజినీర్ ఈ.శ్రీనివాసులు, డివిజనల్ ఇంజినీర్ టి.నిక్కిక్రజ్, ఎఇ నెల్ల శ్రీను, ఆర్‌డి ఒలు కె.మాధవి, పి.శ్రీఖర్, ఆర్అండ్‌బి ఎస్ఇ బి.రాము, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ సిహెచ్ఎన్‌వి.కృష్ణారెడ్డి, ట్రాన్స్‌కో డివిజనల్ ఇంజినీర్ రవికుమార్, జలవనరులశాఖ డివిజనల్ ఇంజినీర్ బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌తో మంత్రి సుభాష్

నిధుల మంజూరు చేయాలని ఆర్థిక మంత్రికి వినతి

ప్రజాశక్తి - రామచంద్రపురం

రామచంద్రపురం నియోజకవర్గ అభివద్ధికి నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ విన్నవించారు. గురువారం ఆర్థిక మంత్రితో భేటీ అయిన సందర్భంగా సుభాష్ ఆయనకు పలు విషయాలను వివరించారు. నియోజవర్గ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల పురోగతి, గుంతలు లేని రోడ్ల నిర్మాణానికి సంబంధించి ఆర్థిక శాఖ నుంచి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ స్థితిగతులపై ఆర్థిక మంత్రి కేశవ్ తో కలిసి పలు అంశాలపై చర్చించారు. ముఖ్యంగా రోడ్లు అభివృద్ధి చేయాలనే లక్ష్యం తో పనులు శరవేగంగా సాగుతున్నాయని ఆర్థిక మంత్రికి మంత్రి సుభాష్ వివరించారు. రానున్న బడ్జెట్లో రామచంద్రపురం నియోజవర్గానికి తగిన ప్రాతినిధ్యం ఇచ్చి నిధులు మంజూరు చేస్తామని ఆర్థిక శాఖ మంత్రి కేశవ మంత్రి సుభాష్ కు హామీ ఇచ్చారని కార్మిక శాఖ మంత్రి విలేకరులకు తెలిపారు. ఇప్పటికే పలు అభివద్ధి కార్యక్రమాలను గుర్తించామని నిధులు మంజూరు కాగానే అన్ని పనులు పూర్తి చేస్తామని ఆయన వివరించారు.

క్రీడా పోటీలకు విద్యార్థుల ఎంపిక

ఎంపికైన విద్యార్థులకు పలువురి అభినందిస్తున్న

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

గొల్లవిల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో చదువుతున్న విద్యార్థులు వివిధ విభాగాల్లో రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆటల పోటీలకు ఎంపిక య్యారు. అండర్-14, అండర్-17 ఆటల పోటీలకు ఎంపికైన విద్యార్థులు రాష్ట్రస్థాయి లో ఈనెల 9 నుంచి 11 వరకు విజయ నగరం, కృష్ణ, తిరుపతి, గుంటూరు జిల్లాల్లో నిర్వహించే రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆటల పోటీల్లో పాల్గొంటారన్నారు. ఎంపికైన విద్యార్థులను గురువారం ఆ పాఠశాలలో ఎస్ ఎంసి చైర్మన్ వాలా సత్యనారాయణ, ఎంఇఒ ఎస్.సత్య కృష్ణ, హెచ్ఎం ఎల్.రాణి, పీడీలు గొల కోటి ఫణీంద్ర కుమార్, డి.సరస్వతి, వి.విజయ భాస్కర్, ఉపాధ్యాయులు అభినందించారు.

హిందీ పరీక్షల్లో 'ఆదిత్య' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - అమలాపురం

స్థానిక ఆదిత్య స్కూల్ కామనగరువు విద్యార్థిని, విద్యార్థులు జాతీయ భాష హిందీ పరీక్షల్లోనూ తమ ప్రతిభ చూపారు. దక్షిణ భారత హిందీ ప్రచార సభ మద్రాసు వారు ప్రతి ఏడాదీ నిర్వహించే హిందీ పరీక్షలైన ప్రాథమిక, మధ్యమ, రాష్ట్ర భాష, ప్రవేశిక పరీక్షల్లో ప్రతిభ కనబరిచారు. ఇటీవల విడుదల చేసిన దక్షిణ భారత హిందీ ప్రచార సభ పరీక్షా ఫలితాల్లో ప్రాథమిక పరీక్షా 42 మందికి ప్రథమ స్థానాలు, 2 ద్వితీయ స్థానాలు వచ్చాయి. మధ్యమ పరీక్షల్లో 16కు గాను 16 ప్రథమ స్థానాలు సాధించారు. రాష్ట్ర భాష పరీక్షలో 31 మందికి గాను 31 మందికి ప్రథమ స్థానాలు వచ్చాయి. ప్రవేశిక పరీక్షనందు 14 మందికి ప్రథమ స్థానాలు లభించాయి. ప్రతిభ కనపరిచిన విద్యార్థులందరినీ ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్.శేషారెడ్డి, డైరెక్టర్ ఎన్.శృతి రెడ్డి, ప్రిన్సిపల్ రామ ప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ లక్ష్మీసుధ, మరియు హిందీ ఉపాధ్యాయినులు, ఉపాధ్యాయులు ధాత్రిరత్న, ఫాతిమా, రాణి సుజాత, సునీత, విజయలక్ష్మి సత్య దుర్గ, హిందీ ప్రచారక్ శేష సాయి మంచి ఫలితాలు సాధించిన విద్యార్థిని, విద్యార్థులను అభినందించారు.

104 ఉద్యోగుల డిమాండ్లు నెరవేర్చాలి

నోడల్ ఆఫీసర్ సుమలతకు వినతిపత్రం ఇస్తున్న 104 ఉద్యోగులు

ప్రజాశక్తి - కొత్తపేట

తమ న్యాయమైన డిమాండ్లను తీర్చాలని గురువారం నోడల్ ఆఫీసర్ సుమలతకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా 104 యూనియన్ అధ్యక్షులు పలివెల చంద్రశేఖర్ మరియు ఉద్యోగులు వినతి పత్రం అందజేశారు. సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ తమకి మూడు నెలలుగా వేతనాలు ఇవ్వలేదు అని కుటుంబాలను పోషించుకోవడం కష్టమవుతోందన్నారు. 104 సేవలను ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా నిర్వహిస్తే రూ.50 వేల ఖర్చు సరిపోతుందన్నారు. దీనివలన ప్రజల ధనం వథా కాకుండా చూడాలి. 2020 తర్వాత విధుల్లో చేరిన డ్రైవర్స్ మరియు డిఇఒలకు జిఒ నెంబర్ 7 ద్వారా వేతనాలు ఇవ్వాలన్నారు. అరవిందో యాజమాన్యం అక్రమంగా వసూలు చేసిన పిఎఫ్ తిరిగి చెల్లించాలన్నారు. 74 మంది సీనియర్ డ్రైవర్లకు శ్లాబ్ అమలు చేయాలన్నారు. డిఎస్‌సి ద్వారా నియమితులైన సీనియర్ డ్రైవర్లకు కాంట్రాక్ట్ లోపెట్టాలన్నారు. ఉద్యోగులకు ఇన్సూరెన్స్ చేయించాలన్నారు. 104 వాహనాలకు ఫిట్నెస్, ఇన్సూరెన్స్ చేయించాలి ఉద్యోగులకు యాజమాన్యం నుంచి రావలసిన ఇతర బకాయిలు చెల్లించే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుని ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు.

ఘనంగా వెంకటరెడ్డి పుట్టినరోజు

కేట్ కట్‌చేస్తున్న 'విక్టరీ' వెంకటరెడ్డి

ప్రజాశక్తి - రావులపాలెం

విక్టరీ గ్రూపు సంస్థల అధినేత, స్టేట్ కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ గొలుగూరి వెంకటరెడ్డి (విక్టరీ వెంకటరెడ్డి) పుట్టినరోజు వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రావులపాలెం సిఆర్‌సి వృద్ధాశ్రమం, కాశిరెడ్డి సప్లయిస్ కంపెనీ, విక్టరీ గొడౌన్స్ తదితర పలుచోట్ల ఆయన అభిమానులు ఏర్పాటు చేసిన కేకులను కట్ చేసి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఆయన పుట్టినరోజును పురస్కరించుకుని నాలుగు వేల మంది నిరుపేదలకు రగ్గులను పంపిణీ చేశారు. స్థానికంగా గల ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు బిస్కెట్ ప్యాకెట్లు, వికలాంగులకు, వృద్ధులకు, మానసిక వికలాంగులకు భోజనం ఏర్పాట్లు చేసి రగ్గులు పంపిణీ చేశారు. విక్టరీ వెంకటరెడ్డి నూరేళ్లు జీవించడంతోపాటు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి అందరికీ భరోసాగా ఉండాలని పలువురు ఆకాంక్షించారు.

ముస్లిం పెద్దలతో చర్చలు నిర్వహిస్తున్న పోలీసులు

శ్మశానం కోసం ముస్లిముల ఆందోళన

ప్రజాశక్తి - రావులపాలెం

చనిపోయిన వ్యక్తులకు అంత్యక్రియలు నిర్వహించాలంటే కనీస స్థలం కూడా లేదని ముస్లింలు ఆందోళన చేశారు.వ ౦ండల పరిధి ఈతకోటకు చెందిన ముస్లింలు గురువారం స్థానిక పంచాయతీ వద్ద చనిపోయిన మీరాబీ అనే మహిళ మృత దేహంతో నిరసన తెలియజేశారు. పంచాయతీ వద్ద గందరగోళం నెలకొనడంతో పంచాయతీ సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. దీంతో సిఐ శేఖర్ బాబు, ఎస్ఐ చంటి ,పంచాయతీ వద్దకు చేరుకొని పంచాయతీ, రెవెన్యూ, గ్రామ నాయకులు, ముస్లిం పెద్దలతో చర్చలు జరిపారు. బరియల్ గ్రౌండుకు ఐదు సెంట్లు స్థలం కేటాయించేందుకు చర్యలు తీసు కొంటామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

వికలాంగులకు బిస్కెట్లు, వాటర్ బాటిళ్ల పంపిణీ

ప్రజాశక్తి - అమలాపురం

కోనసీమ వికలాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం వికలాంగులకు బిస్కెట్లు, వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. అమలాపురం ఈదరపల్లి వద్ద కమ్యూనిటీ హాలు నందు వికలాంగుల సదరన్ సర్టిఫికెట్ మంజూరుకు శిబిరాన్ని ఏర్పాటు చేసి అధికారులు దరఖాస్తులను స్వీకరించారు. శిబిరానికి వచ్చిన వికలాంగులకు అంబేద్కర్ కోనసీమ వికలాంగుల సంక్షేమ సంఘం అమలాపురం గౌరవ అధ్యక్షులు వంటెద్దు వెంకన్న నాయుడు ఆధ్వర్యంలో నాగవరపు పరశురాముడు, సాధనాల విజ్ఞేశ్వరరావు, బొంతు శ్రీనివాస్, నెల్లి వెంకట్, సంఘ సభ్యులు బిస్కెట్ ప్యాకెట్స్ వాటర్ బాటిల్ అందించడం జరిగింది.

జల్ జీవన్ పనులకు భూమి పూజ

భూమి పూజ చేస్తున్న సర్పంచ్ సతీష్ రావు

ప్రజాశక్తి - రామచంద్రపురం

ప్రతి ఒక్కరికీ తాగు నీరు అందించాలనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జల్ జీవన్ మిషన్ పథకం పనులకు గురువారం హసన్ బాద గ్రామంలో భూమి పూజ నిర్వహించారు. రూ. 68 లక్షలతో మంచినీటి ట్యాంకు, తాగునీటి పైప్‌లైన్ పనులకు గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు భూమి పూజ నిర్వహించి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు అరవై వేల లీటర్ల త్రాగునీటి ట్యాంక్‌తో పాటు, నాలుగు కిలోమీటర్ల పొడవు పైప్ లైన్ పనులు జరుగుతాయని తెలియజేశారు. ముందుగా స్థానిక ఎస్‌సి పేట నుంచి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి పేట పెద్దలు,సచివాలయం సిబ్బంది,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - కాజులూరు

మండలంలోని జగన్నాధగిరి గ్రామంలో జరిగిన ప్రమాదంలో సుంకర సురేష్(42) మృతి చెందారు. గొల్లపాలెం పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. మండలంలోని జగన్నాధగిరికి చెందిన సుంకర సురేష్ కె.గంగవరం మండలం కుందూరు రైసు మిల్లులో పని చేసి బుధవారం రాత్రి తిరిగి స్వగ్రామానికి ద్విచక్రవాహనంపై వస్తూ జగన్నాధగిరి గ్రామ రోడ్డు పక్కన నిలిపి ఉన్న లారీని వెనుక నుంచి ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో గాయపడిన సురేష్‌ను కుటుంబ సభ్యులు స్థానిక ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. అప్పటికే సురేష్ మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఈ మేరకు ఎస్ఐ మోహన్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పురుగు మందు తాగిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి - గండేపల్లి

పురుగుల మందు తాగిన వ్యక్తి ఆరోగ్యం విషమించి బుధవారం రాత్రి మృతి చెందినట్లు ఎఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు. మండలంలోని మల్లేపల్లి గ్రామానికి చెందిన ఎం.వీరబాబు(31) మద్యానికి బానిసై వివాహం జరిగి నాలుగేళ్లు అయినా సంతానం లేకపోవడంతో మనస్థాపానికి గురయ్యి ఈ నెల 5వ తేదీన ఇంటి వద్ద గడ్డి మందు తాగాడు. దీంతో అతనిని కాకినాడ జిజిహెచ్‌కు కుటుంబీకులు తరలించారు. చికిత్స పొందుతూ అతని ఆరోగ్యం విషమించడంతో బుధవారం రాత్రి మృతి చెందినట్లు తెలిపారు. ఈ మేరకు మృతుని సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఆయన ఎఎస్ఐ తెలిపారు.

కోడి వ్యర్థాలు తరలిస్తున్న వ్యాన్ సీజ్

ప్రజాశక్తి - ఏలేశ్వరం

కోడి వ్యర్థాలను తరలిస్తున్న వ్యాన్‌ను మత్స్య శాఖ తనిఖీ అధికారి రాజేంద్ర సీజ్ చేశారు. యర్రవరం జాతీయ రహదారిపై వాహనాలను తనిఖీ చేయగా కోడి వ్యర్ధాలను చేపల చెరువులకు తరలిస్తున్న వ్యాన్‌ను గుర్తించి పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు ఆయన తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేశారని, కోడి వ్యర్థాలను ఊరికి దూరంగా పడేయడం జరిగిందని అన్నారు. ఎవరైనా చేపల, రొయ్యల చెరువులలో మానవుల అనారోగ్యానికి కారణమైన కోడి వ్యర్థాలను ఆహారంగా వేసినట్లు తెలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అసభ్యకర పోస్టులు పెడుతున్న వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి - గోపాలపురం

సోషల్ మీడియాలో సిఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ ఫోటోలను మార్ఫింగ్ చేస్తూ అసభ్యకర పోస్టులు పెడుతున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ కె.సతీష్ కుమార్ తెలిపారు. రంగంపేట మండలం ఒడిశలేరు చెందిన వీరభద్రుల చంద్రశేఖర్ కొంతకాలంగా సోషల్ మీడియాలో అసభ్యంగా మార్ఫింగ్ చేసి పోస్టులను పెడుతున్నారు. దీంతో గోపాలపురం స్టేషన్‌లో ఐటి యాక్ట్ క్రింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

దాడి ఘటనపై కేసు నమోదు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

రోడ్డు పై వర్షపు నీరు నిలిచిందని గత నెల 30న తల్లి, కొడుకుల పై దాడి చేసిన ఘటనపై బాధితుడు ఫిర్యాదు మేరకు ఈ నెల 6న కేసు నమోదు చేశారు.దీనికి సంబంధించి గురువారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని సోమి దేవర పాలెం సోమా చెరువు వద్ద రోడ్డు పై వర్షపు నీరు నిలిచింది. అదే గ్రామానికి చెందిన లంక దుర్గారావు ఇంటి ముందు నీరు నిలిచిపోయిందని విజయ్ తో వాగ్వాదానికి దిగాడు. ఇద్దరి మధ్య మాటా మాట పెరిగి దుర్గారావు విజయ్‌పై భౌతిక దాడికి దిగాడు. ఈ ఘటనలో అడ్డువచ్చిన విజయ్ తల్లిపై దాడిచేశారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడ్డ విజయ్ తల్లిని ముమ్మిడివరం ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రికి తరలించారు. బాధితుడు ఫిర్యాదు మేరకు దాడికి పాల్పడిన దుర్గారావు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఈ సందర్భంగా ఎస్ఐ డి.జ్వాలా సాగర్ తెలిపారు.

బాలిక అదృశ్యంపై డిఎస్‌పి విచారణ

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ప్రత్తిపాడులో ఒక ప్రయివేటు కళాశాలలో చదువుతున్న మైనర్ అదృశ్యంపై పెద్దాపురం డిఎస్‌పి గురువారం విచారణ చేపట్టారు. గొల్లప్రోలు మండలం కొడవలి గ్రామంలో బాలిక నివాసానికి వెళ్లి పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. డిఎస్‌పి శ్రీహరిరాజు ప్రత్తిపాడు ఎస్ఐ లక్ష్మీకాంతం కేసు వివరాలను అడిగి తెలుసుకున్నారు. డిఎస్‌పి శ్రీహరిరాజు మాట్లాడుతూ బాలికను వెతికేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. త్వరలోనే తల్లిదండ్రులకు అప్పగిస్తామని భరోసా ఇచ్చారు.

అన్నదాన భవన నిర్మాణానికి రూ.2 లక్షల విరాళం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ శ్రీనివాస ప్రాంగణంలో నిర్మిస్తున్న శ్రీ వకుళ మాత అన్నదాన భవన నిర్మాణానికి గన్నవరం చెందిన గుడపాటి రాంబాబు సత్య దంపతులు, గుడపాటి త్రివేది దుర్గ రాణి దంపతులు గురువారం రూ.2 లక్షలను ఆలయ డిప్యూటీ కమిషనర్ ఎన్ఎస్ చక్రధరరావుకు అందజేశారు. వీరికి స్వామివారి దర్శనం చేయించి అనంతరం స్వామివారి చిత్రపటాన్ని అందజేసి ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్నందుకు అభినందించారు.

అన్నదాన పథకానికి..

ర్యాలీ జగన్మోహిని కేశవ స్వామి మరియు గోపాల స్వామి వార్ల ఆలయానికి వచ్చే యాత్రికులకు అన్నదానం నిర్వహించేందుకు గురువారం పలువురు విరాళాలు ఇచ్చారు. రాజమహేంద్రవరానికి చెందిన కల్లూరి వెంకట రామనరసింహ మూర్తి సరస్వతి దంపతులు రూ.10,116, బెంగళూరుకు చెందిన గోళ్ళమూడి మధుసూదనరావు రాజకుమారి దంపతులు రూ.10,116ను కార్యనిర్వాహణ అధికారి బివి వెంకటరమణమూర్తికి అందజేశారు. స్వామివారి శేష వస్త్రంతో పాటు స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు.

కేన్సర్ స్క్రీనింగ్‌పై అవగాహనా ర్యాలీలు

నగరం పిహెచ్‌సి ఆధ్వర్యంలో కేన్సర్‌పై అవగాహనా ర్యాలీ

అమలాపురంలో నిర్వహించిన అవగాహనా ర్యాలీలో పాల్గొన్న వైద్య ఆరోగ్య సిబ్బంది, కళాశాల విద్యార్థులు

ప్రజాశక్తి - అమలాపురం

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు, కలెక్టర్ సూచనల మేరకు గురువారం స్థానిక ప్రాంతీయ ఆసుపత్రి నుంచి ముమ్మిడివరం గేటు వరకు కేన్సర్ స్క్రీనింగ్‌పై అవగాహనా ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.దుర్గారావు దొర ప్రాంతీయ ఆసుపత్రి వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక కేన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వైద్య సిబ్బంది వెళ్లి స్క్రీనింగ్ పరీక్షలు చేసి, తీవ్రమైన కేసులను. అవసరాల మేరకు వైద్యశాలలకు సిఫారసు చేస్తారని చెప్పారు.జిల్లాలో 18 సంవత్సరాలు పైబడిన వారందరికీ స్క్రీనింగ్ చేయనున్నట్లు వెల్లడించారు. ఇంటింటికీ ఎఎన్ఎంలు, సిహెచ్‌ఒలు వెళ్లి స్క్రీనింగ్ లో పాల్గొంటారని తెలిపారు. దీనిలో భాగంగా వైద్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వ హించను న్నారన్నారు. కేన్సర్, గుండె పోటు కేసుల నియంత్రణ చర్యల్లో భాగంగా రెండు ప్రత్యేక కార్యక్రమాల ద్వారా18 ఏళ్ల దాటిన మహిళలకు రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను జిల్లా వ్యాప్తంగా త్వరలో నిర్వహిస్తారన్నారు. తొలి దశలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, ఎఎన్ఎంలు, ఆశాలు ప్రతి ఇంటికీ వెళ్లి మహిళలకు క్యాన్సర్ గురించి వివరించి, లక్ష ణాలు ఉంటే తెలియజే యాలని కోరతారన్నారు. రొమ్ముల్లో ఏర్పడే గడ్డల గురించి వివరించి, అవసరమైతే తగిన జాగ్రత్తలతో ఇళ్లల్లోనే పరీక్షిస్తారని, గర్భాశయ సమస్యల గురించి వివ రాలు అడిగి నమోదు చేసుకుంటారన్నారు.. నోటి క్యాన్సర్ గురించి కూడా వివరిస్తారని. ఇంట్లో ఎవరికైనా అటువంటి లక్షణాలు ఉంటే నమోదు చేస్తా రన్నారు. ఈ వివరాల నమోదుకు ప్రత్యేక యాప్ నురూపొందించారన్నారు ఈ స్క్రీనింగ్ ద్వారా కేన్సర్, గుండెపోటు జబ్బుల లక్షణాలను వివరించి, వారి అల వాట్లు, జీవననేపథ్యం ఆధారంగా వివరాలు సేకరించనున్నారని అన్నారు. అనుమానిత లక్షణాలు ఉన్నట్లు గుర్తిస్తే వారికి, తదుపరి చికిత్స గురించి సలహాలు ఇస్తారన్నారు. .వివిధ రోగాల నుండి విముక్తి పొందేందుకు ఈ స్క్రీనింగ్ దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డిఎంహెచ్ఒ భరత లక్ష్మి, ఫ్యామిలీ డాక్టర్ ఫిజీషియన్ నో డల్ ఆఫీసర్ డాక్టర్ సుమలత, డాక్టర్ సూర్యనగేష్, ఆర్‌బిఎస్‌కె కోఆర్డినేటర్ డాక్టర్ జాన్‌లెవీ, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు, మిరియం కళాశాల విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. **అంబాజీపేట :** ముందస్తు క్యాన్సర్ స్క్రీనింగ్ లో భాగంగా అంబాజీపేట పిహెచ్‌సి ఆణ్వర్యంలో కేన్సర్‌పై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. వైద్యాధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ నోటి కేన్సర్, రొమ్ము కేన్సర్, గర్భాశయ ముఖ ద్వార కేన్సర్, సర్వ వైకిల్ కేన్సర్ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. పద్దెనిమిదేళ్ల దాటిన పౌరులందరికీ సిహెచ్ఒ అప్పారావు, ఎంఎల్‌హెచ్‌పి, ఎఎన్ఎమ్ లు, అశావర్కర్ లు అవగాహన కల్పించి క్యాన్సర్ పై విజయం స్క్రీనింగ్‌తో సాధ్యం కార్యక్రమం జయప్రదం చేయాలని వైద్యాధికారి సూచించారు. **మామిడికుదురు :** నగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం 216వ జాతీయ రహదారి లో కేన్సర్‌పై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ ప్రశాంత్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ ముందస్తు క్యాన్సర్ స్క్రీనింగ్ వల్ల ఎవరైనా కేన్సర్ లక్షణాలతో బాధపడుతున్నట్లు అయితే, ఈ స్క్రీనింగ్ వల్ల అటువంటి వారిని గుర్తించి తగిన పరీక్షలు నిర్వహించి వారిని ఆ వ్యాధిన బారిన పడకుండా కాపాడడానికి ఒక మంచి అవకాశం అని తెలియజేశారు. ఈ స్క్రీనింగ్ కార్యక్రమం ఈ నెల 14 నుండి మండలం లో ఉన్న అన్నీ స్కూల్స్ నందు విద్యార్థులను కేన్సర్ స్క్రీనింగ్ చేస్తారన్నారు. కార్యక్రమంలో సిహెచ్ఒ సత్యవతి, సూపర్ వైజర్ సత్యనారాయణ, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం:** జాతీయ కేన్సర్ అవగాహనా దినోత్సవం సందర్భంగా గురువారం కపిలేశ్వరపురం మండలం లోని అంగర పిహెచ్‌సి పరిధిలో అన్ని సచివాలయాల్లో ఆరోగ్య సిబ్బంది ద్వారా క్యాన్సర్ పరీక్షలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ పిఎన్ఎస్‌డి రత్నకుమారి ఆదేశాల మేరకు కేన్సర్ పరీక్షలపై అవగాహన నిమిత్తం ర్యాలీలు, సమావేశాలు, నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఒ జె.మల్లికార్జునుడు, హెల్త్ ఎడ్యుకేటర్ బి.రామారావు, ఎం ఎల్‌హె చ్‌పిలు, ఆరోగ్య , ఆశా కార్యకర్తలు,పాల్గొన్నారు. **ఆలమూరు:** ప్రాణాంతకమైన కేన్సర్ వ్యాదిని నివారించడం స్క్రీనింగ్ ప్రోగ్రామ్ తోనే సాధ్యమని కొత్తపేట డివిజన్ అదనపు డిఎంహెచ్ఒ ఎం.సుమలత అన్నారు. మండలంలోని పెదపళ్ల, చొప్పెల్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో గురువారం జాతీయ కేన్సర్ అవగాహన దినోత్సవంలో బారీ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా పిహెచ్‌సి కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో కేన్సంని ఎదుర్కొనేందుకు తీసుకోవలసిన చర్యలను వైద్యాధికారులు పి.భవానీశంకర్, డి.సువర్చలాదేవి, ఆర్.మల్లిఖార్జునరావు, డి.సాయి కిషోర్ వివరించారు. అనంతరం క్యాన్సర్ వ్యాధి వ్యాప్తి నివారణకు తీసుకోవలసిన చర్యలు, నియంత్రణకు అనుసరించవలసిన నియమాలను వివరించారు. కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఒ కె.జ్యోతికుమార్, వీర వెంకటరావు, హెచ్ఇలు బి.సూర్యనారాయణ, ఎవివి.రాజా అక్కుల, సూపర్‌వైజర్లు ఎం.శ్రీనివాసరావు, పి.శివప్రసాద్, పి,ఉమ, ఆర్.బాలామణి, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు. పిహెచ్‌సిల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల్లో కేన్సర్ వ్యాప్తి నివారణకు తీసుకోవలసిన చర్యలపై తరచూ ఎంఎల్‌హెచ్‌పీల ద్వారా అవగాహన సదస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు వైద్యాధికారులు పేర్కొన్నారు. **ఉప్పలగుప్తం:** జాతీయ కేన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా గురువారం భీమనపల్లి పి హెచ్ సి లో వైద్యాధికారి డాక్టర్ కె.లక్ష్మీప్రసన్న అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పిహెచ్‌సి సిబ్బంది ఆర్ . రామకృష్ణ మూర్తి, శుభా రత్నం, పి.సత్యవతి, గౌతమి, జె.నాగవేణి, కె.రాణి, జి.అపర్ణ, హసన్నుద్దీన్, నరసింహం, భవాని, తేజ, రమాదేవి, శ్రావణి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అంబాజీపేట పిహెచ్‌సి ఆధ్వర్యంలో అవగాహనా ర్యాలీ

పెదపళ్లలో అవగాహనా ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య ఆరోగ, ఆశా సిబ్బంది

భీమనపల్లిలో అవగాహనా ర్యాలీలో వైద్యసిబ్బంది

CHANGE OF NAME

I, SRINIVAS GOWD BOLLA (NEW NAME), S/o Musalayya" Previously called "BOLLA SRINIVAS (OLD NAME)" Dr. No. 2-2A-5/2, Park Road, Nidadavole, West Godavari District (Now East Godavari District), A.P., Have changed my name in Passport No. L2935037 "BOLLA SRINIVAS (OLD NAME) is changed to "SRINIVAS GOWD BOLLA" Hence after all my Documents and Correspondence will be continue With my new name SRINIVAS GOWD BOLLA.

సమస్యలు పరిష్కరించాలని వేడుకోలు

ప్రజాశక్తి - తాళ్లరేవు

తమ గ్రామంలో మురుగునీరు సమస్య పరిష్కరించి, రహదారి సౌకర్యాలు కల్పించాలని కోరంగి పంచాయతీ సీతారా మపురం గ్రామస్తులు కోరారు. గురువారం గ్రామ సమస్యలపై తహశీల్దార్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా గ్రామ స్తులు తమ గ్రామంలోని గొల్లల వీధి, కులాయి చెరువు ప్రాంతాలు చిన్నపాటి వర్షం కురిస్తే చెరువులా మారిపోతుందని అన్నారు. మురుగునీరు బయటకు పోయేందుకు వీలు లేకపోవడంతో దోమ లు, ఈగలు పెరిగిపోయి ప్రజలు అనా రోగ్యాలకు గురౌతున్నారని అన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి తమ గ్రామంలో నెలకున్న సమస్యలను పరిష్క రించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బత్రాజు సూర్యనారాయణ, రామకృష్ణ రాజు, పిల్లి ఏసురత్నం, సుధారాణి, కె.సత్యనారాయణ, పాపారావు, శివ ప్రసాద్, ఏడుకొండలు, కృష్ణ, బాబూరావు, వల్లు రాజుబాబు పాల్గొన్నారు.

శిశు రక్షణపై అవగాహన

ప్రజాశక్తి - పిఠాపురం

పట్టణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో మండల లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో శిశురక్షణపై గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆసుపత్రిలో గర్భిణులకు రోగుల కు శిశు రక్షణపై అవగాహన కల్పించారు. వారి అనుమానాలను నివృత్తి చేశారు. లోక్ అదాలత్ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందజేస్తామని తెలిపారు. మానవ అక్రమ రవాణా నివారణ, చట్టాలు, గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో లీగల్ సర్వీసెస్ సభ్యులు కె.నూకరాజు, ఎ.గీత, వైద్యులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలను అడ్డుకోవాలి

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అను సరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను అడ్డు కోవాలని, లేకుంటే దేశం సమగ్రతకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని సిపిఎం జిల్లా కన్వీనర్ ఎం.రాజశేఖర్ అన్నారు. సిపిఎం కాకినాడ రూరల్ ప్రథమ మహాసభ ఇంద్రపాలెం కళ్యాణ మండపంలో కామ్రేడ్ ఆర్ఎస్ నగర్‌లో కామ్రేడ్ చుక్కన సత్యనారాయణ రాజు ప్రాంగణంలో గురువారం జరిగింది. తొలుత అరుణ పతకాన్ని సీనియర్ నాయకులు అంకం సుబ్రహ్మణ్యం ఆవిష్కరించారు. ఏచూరి చిత్ర పటానికి రాజ శేఖర్, పెద్దింశెట్టి రామకృష్ణ పూల మాల వేసి నివాళు లర్పించారు. అనంతరం పెద్దింశెట్టి రామ కృష్ణ, పి. నాగదేవి అధ్యక్షవర్గంగా ప్రతినిధుల సభ ప్రారంభమైంది. ఈ సభకు రాజశేఖర్ హాజరై మాట్లాడారు.

క్రీడల అభివృద్ధికి ప్రోత్సాహం

ప్రజాశక్తి - పెద్దాపురం

క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తుందని మాజీ మున్సిపల్ చైర్మన్, టిడిపి రాష్ట్ర కార్యానిర్వహణ కార్యదర్శి రాజా సూరిబాబురాజు అన్నారు. పెద్దాపురంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఒలింపిక్స్‌లో క్రీడాకారులకు ప్రోత్సాహాన్ని ఇస్తూ చంద్రబాబు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షణీయమన్నారు. ఒలింపిక్స్‌లో గోల్డ్ మెడల్ సాధించిన క్రీడాకారునికి రూ.75 లక్షలు ఇచ్చే ప్రోత్సాహాన్ని రూ.7కోట్లకు పెంచడం అభినందనీయమన్నారు.

రైల్వే యూనియన్ ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - సామర్లకోట

డిసెంబర్ 4, 5 తేదీల్లో జరగనున్న సామర్లకోట బ్రాంచ్ రైల్వే యూనియన్ సంఘాల ఎన్నికల ప్రచారాన్ని గురువారం రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ అధ్వర్యంలో గురువారం ప్రారంభం అయింది. స్థానిక రైల్వే స్టేషన్ పరిధిలో ఉద్యోగుల సంఖ్య ఎక్కువగా ఉందని, అందుకే ఇక్కడ నుంచే ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టినట్లు యూనియన్ కార్యదర్శి ఎం.రమేష్ తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ రైల్వే మెన్, అసిస్టెంట్ జనరల్ సెక్ర టరీ జి.గణేశ్వరరావు, సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ వైఎన్.బాబులు పాల్గొన్నారు.

బెల్ట్ షాపును తొలగించాలి

ప్రజాశక్తి - సామర్లకోట

తమ గ్రామంలో అనధికారికంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపును తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని పెదబ్రహ్మదేవం పంచాయతీ కార్యా లయం కార్యదర్శి ఎక్సైజ్ సూపరింటెండెంట్‌కు లేఖను గురువారం పంపించారు. గ్రామ సర్పంచ్ నీలపాల సత్యనారాయణ అధ్యక్షతన పాలకవర్గం ఆమోదించిన తీర్మాణం కాపీని గ్రామ కార్యదర్శి లేఖ రూపంలో అందజేశారు. గ్రామంలో మద్యం దుకాణం లేనందున గ్రామంలో ఎక్కడ మద్యం బెల్ట్ షాపులు నిర్వహిం చకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

యానాం వార్తలు

ఎంఎల్ఎ గొల్లపల్లి సుడిగాలి పర్యటన

ప్రజాశక్తి - యానాం

ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్‌అశోక్ గురువారం వివిధ శాఖల అధికారులతో కలిసి నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేశారు. ఆయా గ్రామా లకు సంబంధించి సమ స్యలను తెలుసుకున్నారు. సాగు, తాగునీటికి ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారని ఫిర్యాదులు రావడంతో అరటికాయలంకలో ఉన్న పంపు హౌస్‌ను పరిశీలించారు. ఇరిగేషన్ అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్య పరిష్కరించాలని కోరారు. మోటర్లు పనిచేయకపోవడంతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పిడబ్ల్యూడి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే మోటర్లు రిపేరు చేయించి తాగు, సాగునీటికి సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. రాజరాజేశ్వరి నగర్ లో రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి సంబంధించిన సమస్యను పరిష్కరించారు. అంబేద్కర్ విజ్ఞాన్ భవన్లో అంబేద్కర్ విగ్రహానికి వెనకాల రూ.13 లక్షలతో స్టెయిన్లెస్ స్టీల్‌తో నూతన మెట్లు నిర్మాణం చేపట్టి పూర్తి చేసినట్లు తెలిపారు. ట్యాక్సీ స్టాండ్ సమీపంలో అస్తవ్యస్తంగా ఉన్న ప్రధాన డ్రెయినేజీని పరిశీలించి దానికి శాశ్వత పరిష్కారం చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎఒ మునిస్వామి, ఇఇ చంద్రశేఖరన్, ఎఇ కాళ్ల నాగరాజు, మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ, జెఇ భాస్కర్‌జ్యోతిరాజు పాల్గొన్నారు.

ఉల్లాస్‌పై శిక్షణా కార్యక్రమం

ప్రజాశక్తి - యానాం

స్థానిక సమగ్ర శిక్ష అభియాన్ సమావేశపు మందిరంలో ప్రాంతీయ విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉల్లాస్ శిక్షణా కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఉన్న 33 పోలింగ్ బూత్‌లలో 33 మంది సర్వేయర్లును నియమించి వారికి శిక్షణ ఇచ్చారు. 15 సంవత్సరాలు వయసు పైబడిన వారికి చదువు నేర్పే క్రమంలో ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహిం చి వారి జాబితాను రూపొందిం చాలని వివరించారు. ఈ కార్య క్రమంలో ప్రాంతీయ విద్యాశాఖ అధికారి, ఉల్లాస్ డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ పంపన లక్ష్మణ ప్రవీణ్, ఉల్లాస్ అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కర్రి భవాని ప్రసాద్, కోఆర్డి నేటర్స్ ఓలేటి దుర్గా మహాలక్ష్మి, ఎ విజయలక్ష్మి, మిషన్ స్త్రీ శక్తి సిబ్బంది పాల్గొన్నారు.

మహారాజశ్రీ 2వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

O.S. No. 123/2024

Between:

సత్తి మురళీకృష్ణ -వాది

మరియు

1. ఆకుల శ్రీనివాసు, S/o. సత్యనారాయణ, వయస్సు 48, ప్రైవేటు ఎంప్లాయి, డో.నెం. 2-31, జేగురుపాడు, కడియం మండలం, తూ॥గో॥జిల్లా.
2. ఆకుల సత్యవేణి, W/o. శ్రీనివాసు, హిందువు, వయస్సు 42, గృహిణి, డో.నెం. 2-31, జేగురుపాడు, కడియం మండలం, తూ॥గో॥జిల్లా.

-1, 2 ప్రతివాదులు

పై నెంబరు దావాలో 1, 2 ప్రతివాదులు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 20-11-2024 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వి.సత్యమూర్తి

రాజమండ్రి 07-11-24 అడ్వకేట్, రాజమండ్రి సెల్:9866539256

పోయినవి

సింగంశెట్టి మోహన్‌రావు, S/o. సుబ్బారావు, R/o. డో.నెం. 82-5-3/1, Elite Home, ఫ్లాట్ నెం. 201, 1వ వీధి, విద్యుత్ నగర్, ఎ.వి.అప్పారావు రోడ్డు, రాజమహేంద్రవరం, తూ॥గో॥జిల్లాలో నివసిస్తున్న నా యొక్క **లక్ష్మీ మారుతి ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్** కంపెనీకి సంబంధించిన రాజమండ్రి **ICICI బ్యాంక్, దానవాయిపేట బ్రాంచ్‌కు** చెందిన **2 చెక్ బుక్స్,** మా స్థలంకు సంబంధించిన దస్తావేజులు జిరాక్స్‌లు, **ప్రామిసరీ నోట్లు** సంతకం పెట్టినవి మరియు సంతకాలు పెట్టిన చెక్క్ ఇవ్వన్ని కూడా ICICI బ్యాంకు, రాజమండ్రి దానవాయిపేట బ్రాంచ్‌కి సంబంధించినవి మరియు **ఫోరం స్టాంప్స్, అడ్రస్ స్టాంప్స్** మరియు **మేనేజింగ్ డైరక్టర్ స్టాంప్స్,** విలువైన దస్తావేజులు పేపర్స్ అన్ని **బ్యాగ్‌లో** పెట్టుకొని **ది. 25-10-2024వ తేదీన** నేను నా ఇంటి నుండి నా బైక్ వెనుక హుక్కుకి తగిలించుకుని ICICI బ్యాంకుకి వెళ్ళుచుండగా మార్గం మధ్యలో పడిపోయినవి. ఎంత వెతికిన కనిపించలేదు. కనుక ఎవరికైన దొరికిన ఎడల ఈక్రింది అడ్రస్‌కి తెలియపర్చవలసిందిగా కోరుచున్నాను. నా బ్యాగ్ దొరికి తెలియపర్చిన వారికి తగిన పారితోషకం ఇవ్వబడును.

సింగంశెట్టి మోహన్‌రావు

R/o. డో.నెం. 82-5-3/1, Elite Home, ఫ్లాట్ నెం. 201, 1వ వీధి, విద్యుత్ నగర్, ఎ.వి.అప్పారావు రోడ్డు రాజమండ్రి, సెల్: 9550639999

ఘనంగా సివి రామన్ జయంతి

భౌతిక శాస్త్రవేత్త సివి.రామన్ జయంతి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. జిల్లాలోని పలు కేంద్రాల్లో జరిగిన ఈ వేడుకల్లో సివి రామన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ప్రజాశక్తి - యంత్రాంగం

సామర్లకోట స్థానిక వివేకానంద పాఠశాలలో భౌతిక శాస్త్రవేత్త సివి.రామన్ జయంతి సందర్భంగా రెండు రోజులు పాటు జరిగే "సైన్స్ ఎక్స్పో" కార్యక్రమాన్ని గురువారం కరస్పాండెంట్ బిఎస్.సరోజినీ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ -1 వై.శివరామకృష్ణయ్య పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల్లో శాస్త్ర సాంకేతిక నైపుణ్యాలను, విలువలను పెంచే లక్ష్యంలో భాగంగా ఈ సైన్స్‌ఎక్స్పోలు పని చేస్తాయన్నారు. సైన్స్ ఎక్స్పోలో విద్యార్థులు వాటర్ అలారమ్, హైడ్రాలిక్ బ్రిడ్జి, రైన్ వాటర్ హార్వెస్ట్, డ్రిప్ ఇరిగేషన్ వంటి నూతన ప్రాజెక్టులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు సిహెచ్.వేంకటేశ్వరరావు, ఎగిక్యూటివ్ డైరక్టర్ శైలుషా, అకడమిక్ డీన్ వికాశా, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. **పెద్దాపురం** స్థానిక శ్రీ ప్రకాష్ సినర్జీ స్కూల్లో గురువారం ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త సివి.రామన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ఆవరణలోని సివి రామన్ విగ్రహానికి ప్రొఫెసర్ సంతానం పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో శ్రీ ప్రకాష్ అకాడమిక్ కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **గండేపల్లి** సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో సివి.రామన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత సివి.రామన్ చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆదిరెడ్డి రమేష్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ సుబ్బారావు, వివిధ శాఖల విభాగాధిపతులు, ఫాకల్టీ మెంబెర్స్, విద్యార్థులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

'దీపం-2' కోసం టోల్ ఫ్రీ నెం.1967

ప్రజాశక్తి - అమలాపురం

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దీపం 2 పథకంపై వినియోగదారులకు ఏవైనా అనుమానాలు ఉంటే 1967 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి నివృత్తి చేసుకొనవచ్చు నని జెసి టి.నిషాంతి పేర్కొన్నారు. స్థానిక కలెక్టరేట్లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో జెసి మాట్లాడుతూ తెల్లరేషన్‌కార్డుతో పాటుగా ఎల్‌పిజి గ్యాస్ కనెక్షన్ కలిగిన వినియోగదా రులకు గ్యాస్ భారాన్ని తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు దీపం-2 పథకం ప్రారంభించిందన్నారు. ఈ పథకం సమర్ధవంతంగా కొనసాగేందుకు ఏడాదికి మూడు సిలిండర్లు ఉచి తంగా పొందడంలో వారికున్న సందేహాలను నివృత్తి చేయడానికి ప్రతి దశలో జిల్లా యంత్రాంగం గ్యాస్ ఏజెన్సీలు తగిన సహకారం అందించడం తోపాటు టోల్ ఫ్రీ నెంబర్ను కూడా ఏర్పాటు చేసిందన్నారు. మొదటి సిలిండర్ ను గత నెల అక్టోబర్ 31 నుంచి వచ్చే ఏడాది మార్చి 31 లోపు ఎప్పుడైనా బుక్ చేసుకొన వచ్చునని ఆమె స్పష్టం చేశారు. ఆధార్ రేషన్ కార్డ్ ఇకెవైసి పూర్తి చేసుకునేందుకు గ్యాస్ డెలివరీ బాయ్ కూడా తగిన సహకారం అందిస్తారని లేదా సచి వాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక రూపం లో దరఖా సమర్పిస్తే వారు కూడా ఇకెవైసి చేస్తారని ఆమె స్పష్టం చేశారు. గ్యాస్ బుకింగ్ చేసిన సందర్భం లోనూ సిలిండర్ డెలివరీ సందర్భంలోనూ, సిలిండర్ సబ్సిడీ సొమ్ములు 48 గంటలు లోపు తిరిగి జమ అయ్యే సమయంలోను చరవాణికి సంక్షిప్త సమా చారం ఎస్ఎంఎస్ రూపంలో వస్తుందన్నారు. సిలిం డర్ డెలివరీ సమయంలో గ్యాస్ డెలి వరీ బాయ్ కి ఓటీపీ నెంబర్ను వినియో గ దారులు చెప్పాల్సి ఉంటు ందన్నారు. 1967 ఫోన్ నెంబర్‌కు ఫోన్ చేసి తదుపరి గ్యాస్ కనెక్షన్ నెంబరు లేదా ఆధార్ నెంబరు తెలుపుతూ తాము దీపం-2 పథకానికి అర్హులమా, అనర్హులమా అన్న కోణంలో వినియోగ దారులు తమకున్న అనుమానాలను నివత్తి చేసుకొనవ చ్చునన్నారు గ్యాస్ ఏజెన్సీ నిర్వాహ కులు వినియో గదారులు కొన్న సందేహాలను కూడా నివత్తి చేస్తారని ఆమె స్పష్టంగా చేశారు. ఒక కుటుంబంలో ఎన్ని గ్యాస్ కనెక్షన్లు ఉన్నా ఒక కనెక్షన్‌కు మాత్రమే ఏడాదికి మూడు ఉచిత సిలిండర్ పథకం వర్తిస్తుందని ఆమె స్పష్టం చేశారు. ఎల్‌పిజి సిలిండర్ బుకింగ్ నిమిత్తం గతంలో మాదిరి గానే ఫోన్ ద్వారా బుక్ చేసుకుని వచ్చునన్నారు. ఇకెవైసి చేసుకోవడానికి గ్యాస్ డెలివరీ బాయ్ కూడా తగిన సహకారం అందిస్తారన్నారు. గ్యాస్ ఏజెన్సీలకు వెళ్ళవలసిన అవసరం లేదని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి ఉదయభాస్కర్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

NAME CHANGE

I, **ANAND NALLA,** S/o. **N.Palla Rao,** R/o. D.No. 67-1-3, Ashok Nagar, Kakinada 533003 have changed the name of My Minor Son **ORANGE PRINCE RAAVAN NALLA** (Old Name), aged 15 years and he shall hereafter be known as **ORANGE PRINCE NALLA** (New Name).

NAME CHANGE

I, **ANAND NALLA,** S/o. **N.Palla Rao,** R/o. D.No. 67-1-3, Ashok Nagar, Kakinada 533003 have changed the name of My Minor Son **MILIND MANGO PRINCE NALLA** (Old Name), aged 14 years and he shall hereafter be known as **MANGO PRINCE NALLA** (New Name).

సర్టిఫికెట్లు పోయినవి

కాకినాడ జిల్లా, ఏలేశ్వరం మండలం, ఏలేశ్వరంకు చెందిన కశిరెడ్డి లక్ష్మిశ్రీ నివేధ్, తండ్రి: రాజబాబు అనే నాకు చెందిన **పదో తరగతి మార్కులు జాబితా నెంబర్: 1808134535** మరియు **ఇంటర్ మార్కులు జాబితా నెంబర్: 2003255369** ఒరిజినల్ సర్టిఫికెట్లు జిరాక్స్ నిమిత్తం ఏలేశ్వరం బాలాజీ చౌక్ సెంటర్‌కు తీసుకురాగా పోయినవి. ఆచూకీ తెలిసినవారు ఈ దిగువ చిరునామాకు తెలియజేయగలరు.

కశిరెడ్డి లక్ష్మి శ్రీ నివేధ్

తండ్రి: రాజబాబు, ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం, సెల్: 9848357318

IN THE HON'BLE COURT OF THE V ADDL. JUNIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM

O.S.1626/2019

Between:

Pandranki Uma Maheswara Rao ...Plaintiff

And:

Smt. Gundala Rajani Kumari ...Defendant

SUMMONS

To, The Defendant:

Smt. Gundala Rajani Kumari,
W/o. Kotayya, Hindu,
aged 50 years,
R/at D.No.80-17-21,
Padmavathi Residency,
J.N. Road, Rajahmundry.

Please take notice that the above named plaintiff has instituted the above suit against you for recovery of suit amount and with subsequent interest and costs, other reliefs and the suit stands posted to **18-11-2024** for your appearance. You are hereby summoned to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **18-11-2024** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the suit will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)

P.A. NARASIMHAM,
K. SANDEEP,
G.V.A. KISHORE &
CH.N. SUDHA,
Advocates,Visakhapatnam.